# చీకటిలో చిరుదీపం

రచన: వద్దిపర్తి సూర్యనారాయణ

మధు నీవు నా ఆరాధ్య దైవానివి. నా జీవితం నీకే అర్పితం చేయాలనుకొన్నాను అంది రమణి. ఆ మాటలకి మధు అది ఎన్నటికీ జరుగదు. మన పవిత్రప్రేమకు అంతస్థులు అడ్డు రావు రమణి అన్నాడు మధు.

డిగ్రీ పుచ్చుకున్న కొద్ది రోజులకే ఉద్యోగం వచ్చింది మధుకి. వెంటనే ఉద్యోగంలో చేరాడు. ఆమధ్యని రమణి దగ్గరనుండి ఉత్తరం రాలేదు. ఒకసారి శెలవుపెట్టి వెళ్ళి చూసి రావాలని కోరిక. అది తీరటంలేదు. ఆరోజు సాయింత్రం యింటికి బయలుదేరాడు. ఆలోచనలు రమణివైపే పరిగెత్తాయి. తలుపు తీసి లోపలికి వెళ్ళే సరికి శుభలేఖ కనిపించింది. తన కళ్ళని తానే నమ్మలేకపోయాడు. అందులో రమ పెళ్ళి. చుట్టూ చీకట్లు కమ్మాయి. నా ప్రేమ, నా ఊహాలు పటాపంచలైయాయి. నా మధుర స్మృతులు గాలిలో తేలిపోయాయి. వణుకుతున్న చేతులతో కవరు తీసాను. అందులో రమణి లెటరు చదివాను. ప్రియమైన మధుకి రమణి వ్రాసుకొన్న విన్నపము. నా జీవితం నీకే అంకితం అనుకొన్నాను. కాని మన సమాజంలోని అంతస్థుల విలువను మనము తెలుసుకోలేదు. అనుకోని పరిస్థితులవలన ఈ విధంగా జరిగింది. విధి బలీయము. నన్ను మరచిపో. నా పెళ్ళికి నీవు వస్తే సంతోషిస్తాను అని వుంది. ఇట్లు మాలతి, అని చదవగానే నా జీవితం అంధకారమైనది. మనసార ప్రేమించిన రమణి నాకు దక్కనపుడు ఆశ క్షీణించింది. జీవితం మీద విరక్తి జనించింది. నేను సముద్రతీరానికెళ్లి ఆలోచించాను. పంచభూతాత్మకమైన ఈ ప్రపంచాన్ని విడిచి అనంతవాయువులో కలిసి పోవాలని నిర్ణయం చేసుకొన్నాను. కొంత దూరం పోయాక మధుకి హృదయం బరువెక్కింది. మనసార ప్రేమించిన మగువ మాయ చేసినపుడు ఆ హృదయం తట్టుకోలేకపోయింది. చనిపోడానికి నిశ్చయించుకొన్నాడు. అంతలో వర్షం. ఎవరో ముసలతను మధును కేకేసాడు. బాబు అనాధ శరణాలయం యెక్కడ? అని అడిగాడు.

నేను ఆగాను. చేతిలో మూడేండ్ల కుర్రాడితో అతని బీదతనం కనిపిస్తూంద. బాబు ఈ కుర్రాడికి తల్లిదండ్రులు ఎవరూ లేరు. వీన్ని పెంచే దిక్కులేక అనాధ శరణాలయంలో చేర్చుదామని అడిగాను.

నేను ఆ బాబువంక చూసాను. తెల్లగా బొద్దుగా వున్నాడు. ఆ పసివాని ముఖంలో దైనత్వం. కళ్ళలో అమాయకత్వం నన్ను చలింపజేసాయి. నా హృదయంలో ఒక ఆశా కిరణం పొడచూపింది. చచ్చి సాధించేదేమిటి, బ్రతికుంటే ఈ పిల్లవాని భవిష్యత్‌ను చక్కదిద్దవచ్చు.

అంతస్థులు మనుష్యులను విడదీస్తే ప్రేమార్ద్ర హృదయాలను జీవితాలను కలుపుతేంది. అసలు ప్రేమకు కావలసింది హృదయం కాని అంతస్తు కాదు. వర్షం వెలిసింది.

తాతా! ఆ బాబును నాకిచ్చి వెళ్ళు. అని చేతులుచాసి ఆ బాలుని తీసుకొన్నాను. అమాంతంగా బాబు నా చేతుల్లోకి వచ్చాడు. ఆ ముసిలివాడు ఆనందంతో వెళ్లిపోయాడు.

నా జీవితానికి ఆశాకిరణమయిన ఆ బాబుని ఎత్తుకొని యింటిదారి పట్టాను. బాబు కేసి చూసాను. వచ్చేపోయే కార్ల కేసి వింతగా చూస్తున్నాడు. నాఆలోచనకు ఒక రూపకల్పన

చేసుకొంటూ ఇల్లు చేరాను. లక్షాధికారి కూతురు రమణి. మంచి అందగత్తె అని ఆమె డబ్బును చూసి ప్రేమించలేదు. ఆమె నిర్మలమైన మనస్సుని ప్రేమించాను. తుదకు ఆమె అంతస్తులో పడి నా ప్రేమను తిరస్కరించింది. నన్ను పిచ్చివానిగా చేసింది. తనది నిరుపేద కుటుంబం. దురదృష్టవశాత్తు నన్ను పిచ్చివానిగా చేసింది. చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకొన్నాడు. కొద్ది సంవత్సరాలకే తండ్రి కూడా పోయాడు. అలాంటి సమయంలో తన జీవితంలో వసంతంలా రమణి ప్రవేశించింది. తుదకు తన జీవితం ఎడారి చేసి ప్రాణానికే ముప్పు తెచ్చింది భవిష్యత్ కు. ఈ చిన్నారి బాబే నా ఆశాకిరణి అనుకున్నాడు మధు. నడి సముద్రంలో కొట్టుకు పోయే ప్రాణికి ఒక తెప్ప ఆధారం. తన జీవితానికి, ప్రేమకు ఆశాజ్యోతి ఈ చిన్నారి పాపే అని అనుకొన్నాడు. బాబుని ఎత్తుకొని మేడ మీదకు వెళ్ళాడు మధు.'' ఆకాశంలో వెన్నెల మనోజ్ఞంగా వుంది. బృందావనంలో కృష్ణుడు జన్మించాడని విని రంగు రంగుల చీరల ధరించి వస్తున్న పేరంట్రాలవలె ఉన్నవి. మబ్బులు ఆకాశవీధిలో పయనిస్తున్నాయి.

❋

# కైవారగీతి

రాజరాజనరేంద్ర రాజ్యవైభవగీతి
నీ గళార్భటులలో నిస్వనించు!
తెనుగు భారత కథాధుని నన్నయార్యుని
ప్రతిభ నీ గతులలో ప్రస్ఫుటించు!
దిశలు శాసించు ఆంధ్రీయ యోధుల శౌర్య
పటిమ నీ ధాటిలో పరిడవిల్లు!
ధాత్రి కారాధ్యమౌ త్రైలింగ కవుల స
త్కీర్తి నీ స్ఫూర్తిలో తేజరిల్లు!
నీవు నడిచిన బాట మా నేలలోన
చిరతరమ్ముగ సకల సంస్కృతుల తోట;
ఓ మహాదీప్తి! గోదావరీమ తల్లి!
ప్రగతి జాగృతివీవె మా ప్రజకు సతము.

* * *

భక్తిధారల చేత భద్రాద్రినే కరి
గించు గోపన్న వాగ్గేయ రవళి
సంఘ సంస్కార దీక్షామూర్తి "కందుకూరి"
వినూత్న విజయభేరీ స్వనమ్ము
వలసాధిపత్యమ్ముపై విలంఘించు
సీతారామరాజు శంఖారవమ్ము
కోనసీమను స్వర్ణకోటీర మొనరించు
కాటన్ మహాశయుని కలల పాట
నీ ప్రవాహ గానమ్ములో నిర్విరామ
ముగ ధ్వనించుచు మా తెన్గు జగతికెల్ల
నవ్య చైతన్యమందిచ్చి నడుపుగాత
అమర గోదావరీ! యశో విమల లహరి!

* * *

శబరీ శుభాధరి శబరీ విభావరై
ఒకచోట నిన్గూడి ఉల్లసిల్లు;
వైనగంగా వల్లి జాణమిన్నాణాల
ఇంకొక్క చోట ఖేలించి చేరు;
మంజుల మంజీర శింజినీ రంజనై
అల్లొక్కచో ప్రక్క కరుగుదెంచు;
ప్రణహితా నవనీత జనహితై మరలొక్క
చోట నీ కేలంది నీటుగుల్కు;
ఎందరెందరినో సఖీ బృందములను
గూడి విహరింతు వెప్పుడు వేడుకలర
తెలుగు పొలముల రతనాలు చెలువుగుల్క
నిస్తులమ్ము గోదావరీ! నీ యశస్సు.

—చింతూరి మల్లిబాబు.